ఆంధ్రసచిత్రవారపత్రిక
ప్రతి శుక్రవారం
కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో, తాజా సినీవార్తలతో వెలువడుచున్నది
తప్పక చదవండి

ఉదయం
విజయవాడ
మంగళవారం
19—11—1974
THE ANDHRA PATRIKA
Regd. H / VJ. NO. 49

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWAD.

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 64
సంచిక : 224
పుటలు : 4
వెల : 25 పైసలు

బెంగాల్ ల్యాంప్స్
ఫ్లూరసెంటు ట్యూబులు
జి. ఏ. పరశురామ్ & కం.
హైదరాబాద్. 4-A.P.

స్మగ్లర్ల నిర్బంధంపై రాష్ట్రపతి ఉత్తర్వుకు పార్లమెంట్‌లో నిరసన: ప్రతిపక్షాలవాకౌట్

న్యూఢిల్లీ, నవంబరు 18 : దొంగవాటు రవాణా సాగించారన్న ఆరోపణపై నిర్బంధించబడిన వ్యక్తులు ఆరుమాసాల పరకు కోర్టుకు వెళ్లడానికి వీలులేకుండా నిషేధం విధిస్తూ, రాష్ట్రపతి జారీచేసిన ఉత్తర్వులపట్ల నిరసనగా నేడు పార్లమెంట్ ఉభయ సభల్లోనూ మితవాద కమ్యూనిస్టు పార్టీ మినహా మిగిలిన అన్ని ప్రతిపక్షాల సభ్యులు వాకవుట్ చేశారు.

అంతకు ముందు రాజ్యసభలో సభాధ్యక్షుడు శ్రీ జెత్లీ రాష్ట్రపతి ఉత్తర్వుపై సభ్యులు తన అభిప్రాయాలు తెలపడానికి అవకాశ మివ్వగా, ఈ ఉత్తర్వు రాజ్యాంగ విరుద్ధం, రాజకీయ దురుద్దేశ్యపరితం అని ఆరోపించారు.

సంస్థా కాంగ్రెసు, జనసంఘం, సిపిఎం, డిఎంకె, మార్క్సిస్టు, ఎఐఎంఐఎం పక్షాలు వాకవుట్‌లో పాల్గొన్నారు.

దొంగరవాణా నిరోధానికి త్వరలో సమగ్ర శాసనం

న్యూఢిల్లీ, నవంబరు 18 : దొంగవాటు రవాణాను, దొంగవాటు రవాణాదార్లను శక్తిమంతంగా ఎదుర్కొనడం కోసం ప్రభుత్వం త్వరలో ఒక సమగ్రమయిన శాసనం తీసుకురానున్నది.

దొంగవాటు రవాణా నేరం క్రింద నిర్బంధంలోకి తీసుకోబడినవారు ఆరునెలల వరకు కోర్టుకు పోవడానికి వీలులేకుండా నిషేధం విధిస్తూ రాష్ట్రపతి జారీ చేసిన ఉత్తర్వుపై ప్రతిపక్ష సభ్యులు కోపోద్రేకంతో నిరసన తెలిపిన అనంతరం పార్లమెంటరీ వ్యవహారాల సహాయమంత్రి శ్రీ హోమ్‌మోహతా నేడు రాజ్యసభలో ఈ హామీ యిచ్చారు.

అంతకు ముందు, అంతరంగిక భద్రతా పరిరక్షణ శాసనం(మైసా)కు సవరించేరాష్ట్రపతి ఉత్తర్వును రాజ్యసభకు సమర్పిస్తూ, ఈ ఉత్తర్వు కేవలం దొంగవాటు రవాణాదార్లను ఎదుర్కొనడానికి ఉద్దేశించబడిందని, అది దురుపయోగానికి వినియోగించబడుతుందని ప్రతిపక్ష సభ్యులు ఆందోళన చెందనవసరం లేదని మంత్రి చెప్పారు.

ఈ ఉత్తర్వు రాజ్యాంగ విరుద్ధం, దురుద్దేశపూరితం, కర్కశం అని మితవాదకమ్యూనిస్టు పార్టీ మినహా మిగిలిన ప్రతిపక్షాలసభ్యులు విమర్శించి సభనుంచి వాకవుట్ చేశారు.

ఈ ఉత్తర్వు "అమాయకులకు, నేరస్తులకు" కూడా స్వేచ్ఛపాంచే హక్కు లేకుండా చేస్తున్నదని, మైసా క్రింద అరెస్టయినదొంగవాటు రవాణా వారందరిని కోర్టులు నడిపి వేస్తున్నాయని ప్రభుత్వం చేసే వాదనలో తాము ఏకీభవించ జాలనని న్యాయవాది సభ్యుడు శ్రీ ఎన్. కె. దస్తూరి (నామినేటెడ్) వాదించారు.

కొన్ని కోర్టుల తీర్పులను ఉదహరిస్తూ, డిటెన్యూలపై దాఖలు చేసిన పిర్యాదులు లేఖ భావిష్కంగా పుంటే కోర్టులు ఏమి చేయగలవని ఆయన ప్రశ్నించారు.

తర్వాత నిర్బంధించే అధికారులేనని అయన అన్నారు.

ఎంది తరగతి అధికారులు శాసనాన్ని అమలు పరుస్తారు గనుక కొత్త ఉత్తర్వు దుర్వినియోగం కాదన్న హామీ లేదని అయన పేర్కొన్నారు.

రాష్ట్రపతి ఉత్తర్వును సభకు సమర్పించగా, శ్రీ రాజిలే (బి. ఎల్. డి) మాట్లాడుతూ యీ ఉత్తర్వు "రాజ్యాంగ విరుద్ధం, దురుద్దేశపూరితం, కర్కశం అని విమర్శించారు. మైసాను దేశరక్షణ నిబంధనలకు ప్రతిపక్ష నాయకులను నిర్బంధించడానికి వినియోగించడం బరుగుతున్నదని ఆయన అన్నారు. పాలక పక్షానికి రాజకీయంగా వ్యతిరేకులయిన వారిపై ఈ కొత్త ఉత్తర్వు ఉపయోగించబడినప్పుడు హామీకి కూడా అదే గతి పడుతుందని ఆయన పేర్కొన్నారు.

శ్రీ ప్రకాశ్‌వీర్‌శాస్త్రి (జనసంఘం) మాట్లాడుతూ, పాలకుల్నానికి రాజకీయ మయిన నీతి నియమాలు లేవని ఆరోపించారు. అదే నిజం కాకపోతే దేశ రక్షణ నిబంధనల క్రింద జలంధర్‌లో ఆరు సంవత్సరాల పాటు నిర్బంధించబడిన వ్యక్తి కేంద్రమంత్రి ఎలా అవుతాడని ఆయన ప్రశ్నించారు. ఆ మంత్రిపేరు చెప్పవలసిందని కాంగ్రెసు సభ్యులు కోరినా ఆయన పేరు చెప్పలేదు.

శ్రీ ఎస్.ఎస్. మారిస్వామి (డి. ఎం. కె.) మాట్లాడుతూ, ఈ కొత్త ఉత్తర్వు ప్రతి పక్షాలన్నీ ఉపయోగించబడుతుందని తమ పార్టీ నిశ్చయిస్తున్నదని అందువల్ల ఈ ఉత్తర్వును తమపార్టీ బలపర్చజాలదని అన్నారు.

డాక్టర్ జడ్.ఎ. అహ్మద్ (మి.క) మాట్లాడుతూ, ప్రాథమిక హక్కులను పరిమితంగా అయినా తగ్గించడాన్ని తమ పార్టీ వ్యతిరేకిస్తున్నదని పేర్కొన్నారు. అయితే దొంగవాటు రవాణాదార్లు, ఆర్థిక సంబంధమయిన యితర నేరాలు చేసే వారిని శిక్షించడానికి మరింత శక్తిమంతమయిన శాసనాన్ని ప్రభుత్వం తీసుకురావాలని తమ పార్టీ కోరుతున్నదని, ఆయన అన్నారు.

శ్రీ మహావీర్‌త్యాగి (సంస్థా కాంగ్రెసు) : మాట్లాడుతూ, ఈ కొత్త ఉత్తర్వు "రవులట్ శాసనంకన్నా హీనమయినది"గా అన్నారు.

లోక్‌సభలో రభస

న్యూఢిల్లీ, నవంబర్ 18 : ప్రతిపక్షాల విమర్శలమధ్య, దొంగరవాణాదార్లు కోర్టులకు వెళ్లడాన్ని నిషేధిస్తూ రాష్ట్రపతి జారీచేసిన ఉత్తర్వును సభ ముందు పుంచడానికి రేపే యాంగమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి లోక్‌సభ సభాపతి నేడు అనుమతి ఇచ్చారు.

సభలో ప్రశ్నోత్తరాల సమయం జరుగుతున్నప్పుడు, ఈ పత్రాన్ని సభముందు పుంచడానికి అనుమతి కోరుతూ నోటీసుఇవ్వబడింది.

పార్లమెంటుకు ఈ ఉత్తర్వును సమర్పించడంలో జాప్యం చేయడం ద్వారా ప్రభుత్వం సక్రమంగా వ్యవహరించలేదన్న ప్రతిపక్షాల అభిప్రాయంతో సభాపతి ఏకీభవించిన తర్వాత, ఈ పత్రాన్ని సభలో ఉంచడానికి దేశీయాంగ మంత్రికి అనుమతిఇచ్చారు.

సభా హక్కులకు భంగం కలిగించినందుకు ప్రభుత్వాన్ని తీవ్రంగా ముందలించాలని, దేశీయాంగ మంత్రి క్షమాపణ చెప్పుకోవాలని మొత్తం ప్రతిపక్ష సభ్యులంతా కోరారు.అయితే శ్రీ రెడ్డి ఈ జాప్యానికి కారణాలను వివరిస్తూ, ప్రభుత్వం వీలయినంత త్వరలో సభముందు ఈ పత్రాలను పుంచగలిగినట్లుచెప్పారు. ప్రభుత్వానికి సభపట్ల అత్యంత గౌరవం కలదని శ్రీ రెడ్డి చేసిన ప్రకటనపై ప్రతిపక్ష సభ్యులు హేళనగా నవ్వారు.

నేడు సభ ప్రారంభమయినప్పుడు ప్రతిపక్ష సభ్యులు ప్రశాంతంగానుండి, ప్రశ్నోత్తరాలసమయం ప్రశాంతంగా జరుగనివ్వారు. ప్రశ్నోత్తరాల సమయం పూర్తి అయిందని సభాపతి ప్రకటించగానే, 359వ అధికరణం క్రింద రాష్ట్రపతి ఉత్తర్వుజారీచేయబడినంటే ప్రధానరాజ్యాంగసంబంధమైన సమస్యలపై పార్లమెంటులో వ్యవహారంచే ప్రభుత్వం "తెలివ పాటి వైఖరిని" అవలంబించడం పట్ల ప్రతిపక్ష నాయకులంతా తీవ్ర నిరసన తెలియజేశారు.

ఈ ఉత్తర్వును నేటి పార్లమెంటు కార్యక్రమంలో చేర్చడానికి గాను పార్లమెంటు సచివాలయానికి తెలియచేయకుండానే శని వారంనాడు ఈ ఉత్తర్వును ప్రభుత్వం ముందుగా పత్రికలను, రేడియోను అందజేయడంపట్ల పలువురు సభ్యులు అభ్యంతరం తెలిపారు. సభలో ప్రశ్నోత్తరాల సమయం జరుగుతుండగా ఉత్తర్వును సభ ముందు పుంచడానికి సభాపతి అనుమతి కోరే పత్రాన్ని సభాపతికి అందజేయడం సభ్యులకు మరింత అగ్రహం కలిగించింది.

రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘించడం ద్వారా ప్రభుత్వం సభా హక్కులకు భంగం కలిగించిందని నారన్నారు.

"ఇంతవరకు ప్రభుత్వం ఆర్డినెన్సులు జారీ చేయడం కోసం సభ వాయిదాపడే వరకు వేచి పుంటూ వచ్చిందన్నప్పుడు ప్రభుత్వం మరింత ముందుకు వెళ్లి, వారం తరువు సెలవులోజులకోసం వేచిపుండే స్థితికి వెళ్లింది" అని ఒకసభ్యుడు వ్యాఖ్యానించారు.

ఇటువంటి సందర్భాలలో అవలంబించవలసిన పద్ధతి అనుసరించలేదన్న ప్రతిపక్షాల అభిప్రాయంతో సభాపతి ఏకీభవిస్తూ,ఇలాంటి సంఘటన జరగడం ఇదే మొదటిసారి కాదని, లోగడకూడా ఇలాంటి సంఘటనలు జరిగినవని అన్నారు. రేడియో కు, పత్రికలకు తెలియజేసే సమయంలో సే పార్లమెంటు సచివాలయానికి కూడా ఈ పత్రాన్ని అందజేయడం మంచిదని, నోటి మాటగా తనకు చెప్పడంవల్ల ప్రయోజనం లేదని సభాపతి అన్నారు.

పార్లమెంటుకు ఈ ఉత్తర్వును గురించి తెలియజేయడంలో జాప్యం చేయడం సక్రమం కాదని సభాపతి పేర్కొంటూ, ఇది భవిష్యత్తులో మళ్లీ జరగకుండా చూడాలని మంత్రిని

(మిగతా 3 వ కాలంలో)

విజయవాడవద్ద రైల్వేవ్యాగన్ రిపేరుకర్మాగారం: 13600 వ్యాగన్‌ల స్తోమతతో ఏర్పాటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 18: విజయవాడవద్ద సుమారు రు.15 కోట్లుగా అంచనా వేయబడిన ఖర్చుతో, కొత్తగా వ్యాగన్ రిపేరు వర్క్‌షాపును 1980—81 నాటికి 13600 వ్యాగన్‌ల— పోర్ ఎలర్ యూనిట్స్— స్తోమత సాధించబడేట్లుగా నెలకొల్పుటం జరుగుతున్నది. బాన్సీలాల్, కోటాలోను వున్న రెండు రైల్వే వర్క్‌షాపులతో, అదనంగా ఏటా 10 మేజర్‌గేజ్ వ్యాగన్‌ల రిపేర్, హోనర్‌బాలింగ్ స్తోమత పుండేట్లు ఏర్పాటు చేయుటను కూడా రైల్వేబోర్డు నిర్ణయించారు. ఇందుకు రు. 5 కోట్లు ఖర్చు కాగలదని అంచనా.

హైదరాబాద్‌లో శ్రీ చవాన్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 18: కొలంబో వెళుతూ నేడిక్కడ కొద్దిసేపు దిగంపోట విమానాశ్రయంలో అగిన విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ వై. బి. చవాన్‌కు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వీరభద్రావని వెంకటనారాయణ, విద్యాశాఖమంత్రి శ్రీ సుందరి వెంకటకృష్ణారావు స్వాగతం ఇచ్చారు. భోజన విరామం కోసం శ్రీ చవాన్ ఇక్కడ గంటసేపు ఆగారు.

సంస్మరణ
శ్రీమతి బుద్ధానిమియ మేరి జోసెఫ్
జననం : 1892 — మరణం : 19—11—72.
"ప్రభువు సందు మృతినొందువారు ధన్యులు"
"I AM THE RESURRECTION AND THE LIFE."
Ever Remembered by :
బి. డి. యస్. విలియం, బి. జేమ్సు రాజారావు,
బి. సుందరరత్నం, బి.యల్. లిల్లీ. (కుమారులు, కుమార్తె)



ఫ్రాంచి అధ్యక్షుడి పనుపున ప్రత్యేక దూతగా వచ్చిన శ్రీ మారిస్‌ఫామన్‌తో 15వ తేదిన ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి సంభాషణలు జరిపినప్పటి చిత్రం.

లైసెన్సుల కుంభకోణంపై లోక్‌సభలో మరో తీర్మానం

న్యూఢిల్లీ, నవంబర్ 18: లైసెన్సుల కుంభకోణం గురించి మరి కొంత చర్చ జరుగాలని కోరుతూ ఇద్దరు ప్రతిపక్ష సభ్యులు ప్రతిపాదించిన తీర్మానంతోసహా 11 తీర్మానాలను లోక్‌సభలో సభానాయకి చర్చకు స్వీకరించారు. అయితే చర్చ లేదీ లను నిర్ణయించలేదు.

లైసెన్సుల కుంభకోణం పై చర్చను కోరే తీర్మానాన్ని శ్రీ అతల్‌బిహారీవాజపాయ్ (జనసంఘం) శ్రీ సమర్‌గుహ (సోషలిస్టు) ప్రతిపాదించారు.

న్యాయవ్యవస్థ స్వతంత్ర ప్రతిపత్తి సిద్ధాంతానికి సాధ్యమయినంతవరకూ అనుగుణంగా సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి, సుప్రీంకోర్టు న్యాయమూర్తుల హైకోర్టు న్యాయమూర్తుల నియామకం, పదోన్నతులను నిర్ణయించడానికి పార్లమెంటరీ సంఘాన్ని నియమించాలని కోరుతూ శ్రీ మధుదండవతే (సోషలిస్టు) ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు.

కాగితం కొరత, ఒరిస్సాలో చలచిత్ర పరిశ్రమ అభివృద్ధి, ఒకే రకమయిన విద్యా విధానం, చక్కెర విధానం, ఆర్. ఎస్. ఎస్. జపత్— ఇన్సాఫీ, అనంద మార్గ్ తదితర సంస్థల ప్రవర్తన విషయం మొదలయిన వాటిపై మిగతా తీర్మానాలు వచ్చాయి.

పట్టణ ఆస్తులపై పరిమితికి త్వరలో పార్లమెంటులో బిల్లు

న్యూఢిల్లీ, నవంబరు 18 : పట్టణ ఆస్తుల పరిమితి బిల్లు సాధ్యమయినంత త్వరగా ప్రవేశపెట్టబడుతుందని, ఈ విషయం చురుకుగా పరిశీలించబడుతున్నదని వర్క్స్, హౌసింగ్ శాఖా మంత్రి శ్రీమోహన్ ధారియా నేడు లోక్‌సభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వకంగా జవాబిచ్చారు.

చౌ ఎన్—లై అస్వస్థత

పెకింగ్, నవంబరు 18: చైనా ప్రధాని చౌఎన్—లైకి పది వారాల క్రితం శస్త్రచికిత్స జరిగిందని విశ్వసనీయ వర్గాలద్వారా తెలియవచ్చింది. ఈయనకు ఉదరంలో పుట్టకురుపు కలదని, ఆరు మాసాలుగా అస్వస్థతలో పుంటున్నారని పేర్కొనబడింది. చౌఎన్—లైకి గుండెకొట్టి కూడా కలదని తెలుస్తున్నది.

చమురుపై ప్రపంచ సభ: భారత్ పరిశీలన

న్యూఢిల్లీ, నవంబర్ 18: చమురుకు సంబంధించిన విషయాల చర్చకు ప్రాంచి ప్రభుత్వం తలపెట్టిన సమావేశపు కొన్ని మచులక ఉద్దేశాలను భారత్ హర్షించిందని అయితే ఆ సమావేశంలో చర్చించబడుతున్న పెక్కు సమస్యలను లోతుగా పరిశీలించవలసి వున్నందున, మనకు ఎంతో సహాయంగా వున్న అరబ్ దేశాల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తెసుకోవలసి వున్నందున ఈ ప్రతిపాదన పరిశీలనకు ప్రభుత్వం సహజంగానే మరి కొంత వ్యవధి కోరిందని పెట్రోలియం, లిపాయనాల శాఖామంత్రి శ్రీ దినేష్. డి. మాలవ్యా నేడు రాజ్యసభలో చెప్పారు.

ఫ్రాంచి ప్రభుత్వం ఏర్పాటు చేసిన సమావేశానికి భారత్ ఆహ్వానించబడిందా, ఫ్రాంచి ఆధ్యక్షుని ప్రత్యేక దూత మారిస్ స్కూమన్ యిటీవల ప్రభుత్వంతో చర్చలు జరిపినప్పుడు ప్రభుత్వం ఏ నైఖరి వ్యక్తం చేసిందని శ్రీ కృష్ణకాంత్ అడిగిన ప్రశ్నకు జవాబుగా ఆయన పై విషయాలు తెలిపారు.

భారత్‌ను ఈ సమావేశానికి ఆహ్వానించడం జరిగిందని శ్రీ మాలవ్యా చెప్పారు.

పట్టణ ఆస్తులపై పరిమితికి త్వరలో పార్లమెంటులో బిల్లు

న్యూఢిల్లీ, నవంబరు 18 : పట్టణ ఆస్తుల పరిమితి బిల్లు సాధ్యమయినంత త్వరగా ప్రవేశపెట్టబడుతుందని, ఈ విషయం చురుకుగా పరిశీలించబడుతున్నదని వర్క్స్, హౌసింగ్ శాఖా మంత్రి శ్రీమోహన్ ధారియా నేడు లోక్‌సభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వకంగా జవాబిచ్చారు.

యు. పి. లో ధాన్యం దొంగరవాణా కేసు: దర్యాప్తునకు సి. బి. ఐ. తిరస్కృతి

న్యూఢిల్లీ, నవంబరు 18: యు. పి.లోని తరాయ్ ప్రాంతంనుంచి పది వంగడాల రూపంలో ధాన్యాం ఎగుమతికి సంబంధించిన ఉదంతం గురించి యు. పి. ప్రభుత్వం తమకు నివేదించిన కేసుల విషయంలో దర్యాప్తును చేపట్టడం తమకు సాధ్యం కాదని కేంద్ర సూచనాశాఖ సంస్థ (సి. బి. ఐ.) తెలియజేసింది.

వ్యవసాయశాఖ సహాయమంత్రి శ్రీ ఎ.పి. షిండే నేడు లోక్‌సభలో ఈ విషయాన్ని వెల్లడిస్తూ, యు. పి. ప్రభుత్వం దర్యాప్తు సాగుతోందని, సవివరమయిన నివేదికకోసం ఎదురు చూస్తున్నామని చెప్పారు.

శ్రీ ఎ. బి. వాజపాయి అడిగిన ప్రశ్నకు శ్రీ షిండే జవాబిస్తూ, ప్రతిపక్షాలు అనుమానిస్తున్నట్లు ఏ వ్యక్తి కూడా నేరం చేసినట్లు నిరూపించడానికి తగిన ఆధారాలను తెలియజేసే సమాచారం ఇంతవరకు లభించలేదని యు. పి. ముఖ్యమంత్రితో తాను జరిపిన చర్చల ఎల్ల తేలిందన్నారు.

దొంగరవాణా జరిగిన సంగతి ప్రభుత్వానికి తెలుసునని ఈ వ్యవహారం గురించి సమగ్ర మయిన దర్యాప్తు జరపాలని కేంద్రంరాష్ట్ర ప్రభుత్వాన్ని కోరిందని ఆయన అన్నారు.

ఈ దర్యాప్తు ముగిసేలోగా తప్పు సమాచారాన్ని బట్టి ఎలాంటి చర్యకు దిగరాదని దీనివల్ల ప్రముఖులయిన వారిని అనవసరంగా రచ్చకీడ్చినట్లు కాగలదని ఆయన సభ్యులను విజ్ఞప్తి చేశారు.



"మీ భయం ఏమిటో చెప్పండి?"

"మీరు నిజం డాక్టరా లేక నకిలీ డాక్టరా అని సార్!"

శ్రీలంకలోరాజకీయసంక్షోభం:కొలంబోలోకర్ఫ్యూ

కొలంబో, నవంబరు 18 : శ్రీలంకలో రాజకీయ సంక్షోభం తలయెత్తింది. శ్రీలంక ప్రధాని శ్రీమతి సిరిమావో బండారునాయకే రష్యాలో తమ పర్యటన ముగించుకుని నిన్న స్వదేశానికి తిరిగి వచ్చారు.

శ్రీలంకలో ఐక్యసంఘటన ప్రభుత్వం అధికారంలో వున్నది. ఈ ఐక్యసంఘటన లంక సమసమాజ పార్టీ రెండవ పెద్దభాగస్వామిగా వున్నది.

సమసమాజ పార్టీ కార్మికుల ప్రదర్శనలు జరుపుతున్నది. నిటిని నిరోధించడానికి కొలంబోలో కర్ఫ్యూ విధించారు. దీనిలో ఐక్య సంఘటనలో విభేదాలు తీవ్రమై రాజకీయ సంక్షోభం తలయెత్తింది.

ప్రధాన మంత్రి నాయకత్వానగల శ్రీలంక ఫ్రీడంపార్టీకి సమసమాజ పార్టీకి మధ్య కొంత కాలంగా విభేదాలు తలయెత్తినవి.

సమసమాజ పార్టీపై ప్రభుత్వం తీసుకున్న చర్య సమంజసంగా లేదని ఫ్రీడంపార్టీలోని అతిపాత వర్గీయులు విమర్శించారు.

అన్ని రాజకీయ పార్టీల వాటి కార్మిక, యువజన సంఘాలు వార్షికోత్సవాలు జరుపుకునే సందర్భంలో ప్రదర్శనలు, పూజగీంపులు జరుపుకోవడానికి అభ్యంతర పెట్టరాదని మంత్రివర్గం లోగడతీసుకున్న నిర్ణయాన్ని ప్రభుత్వం ఇప్పుడు తీసుకున్నచర్య విరుద్ధమని వున్నదని ఫ్రీడం పార్టీలోని అతివాదులు అన్నారు.

శ్రీమతి బండారునాయకే తన పార్టీలో ఐకమత్యం సాధించడానికి ఇప్పుడు కృషి చేస్తున్నది.

ఇలా వుండగా సమసమాజ పార్టీలోని అతివాదులు శ్రీలంక ఫ్రీడంపార్టీ కొలంబోలో కర్ఫ్యూ విధించింది గనుక అది కార్మికుల, ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని, అందువేత దానితో సంబంధాలు తెంచుకోవాలని గట్టిగా వాదిస్తున్నారు.

ఉపఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థులు: అధిష్ఠానవర్గంతో చర్చలకు పి.సి.సి. అధ్యక్షునిఢిల్లీ యాత్ర

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 18 : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘ అధ్యక్షులు శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ గురువారం ఉదయం విమానంలో ఢిల్లీ వెళతారు. అక్కడ నుంచి 22, 23, 24 తేదీలలో జరిగే ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుల ముఖ్యమంత్రుల సమావేశంలో పాల్గొనడానికిగాని ఢిల్లీ చేరుకొంటారు. ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఈ నెల 25న ఢిల్లీవెళతారు. 24న హంగారీ ప్రధాన మంత్రి ఎస్తున్నందుకు వారికి స్వాగతం యివ్వడానికి ఆయన ఆ తేదీన ఇక్కడ ఉండవలసి వచ్చింది.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు ముఖ్యమంత్రి కానున్న సభలో రాయబుర్గ, కోయిలకుంట్ల, డోర్నకల్ నియోజకవర్గాలకు ఏర్పడిన జాళీలకు కాంగ్రెసు అభ్యర్థులనియామకాన్ని గురించి అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షులు, ప్రధాన మంత్రితో మాట్లాడతారు. కోయిలకుంట్ల నియోజక వర్గంనుంచి కీ. శే. బి.వి. సుబ్బారెడ్డిగారి కుమారుడు శ్రీ పాండురంగారెడ్డి ఆ స్థానములో తనను అభ్యర్థిత్వాన్ని అడుగుతున్నారు. శ్రీ ఎం. వి. సుబ్బారెడ్డి కూడా అభ్యర్థిత్వాన్ని కోరుతున్న వారిలో ఒకరుగా వున్నారు.

డోర్నకల్ నియోజక వర్గం నుంచి కీ. శే. నూకల రామచంద్రారెడ్డి బావమరది శ్రీ సురేంద్రరెడ్డి అభ్యర్థిత్వాన్ని కోరుతున్నారు. పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ వీరయ్య సూగాలీల ప్రతినిధి శ్రీ పిచ్చయ్య కూడా అభ్యర్థిత్వాన్ని కోరుతున్నారు.

రాయదుర్గం నియోజక వర్గం నుంచి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వెంకటనారాయణ కోరుతున్నారు. అది వెనుకబడిన వారి స్థానం కనుక బోయ వారికి ఆ స్థానం యివ్వాలని కోరుతూ ఉద్యమిస్తున్నారు.

రాష్ట్రాల్లో ఆహార ధాన్యాల ధరలు తగ్గుముఖం: షిండే ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 18: దాదాపు అన్ని రాష్ట్రాలలోను ఆహార ధాన్యాల ధరలు తగ్గుముఖం పట్టాయని, ఆహారధాన్యాలు అధ్యమధ్యే పరిస్థితి కూడా మెరుగు పడిందని వ్యవసాయ, పిటిపాలుపబశాఖ సహాయమంత్రి శ్రీ ఎ. పి. షిండే నేడు లోక్‌సభలో లిఖితపూర్వకంగా తెలియజేశారు. అక్రమ నిల్వదారులు, బ్లాక్ మార్కెట్‌దారులపై ప్రభుత్వం తీసుకున్న కటినమయిన చర్యలు యిందుకు కారణమని కూడా ఆయన పేర్కొన్నారు.

సెప్టెంబర్ నుండిన వారానికి, అక్టోబర్ 26 వ తేదికి మధ్య ఆహార ధాన్యాల టోకు ధరల సూచి 3.2 శాతం తగ్గినదని ఆయన తెలిపారు.

నా తండ్రిగారైన శ్రీ తిక్కవరపు వెంకటరమణారెడ్డి గారు (సిసి నటులు) స్వస్తి శ్రీ చంద్రమాన ఆనంద నామ సంవత్సర ఆశ్వయుజ బహుళ త్రయోదశి (11—11—74) సోమవారంనాడు రాత్రి స్వర్గస్థులైనారు.
ఉత్తరక్రియలు, 23-11—74 ఉదయం మద్రాసులో మా స్వగృహము నందు జరగును.
తిక్కవరపు సుధాకరరెడ్డి
12, వ్యాసరావు వీధి, త్యాగరాయ నగర్, మద్రాసు—17.

లెబనాన్ దక్షిణతీరానగల స్థావరంపై ఇజ్రేలీ యుద్ధ పడవలచే 2 సార్లు కాల్పులు

బెల్‌అవిస్, నవంబరు 18 : లెబనాన్ దక్షిణ తీరంలో రషిదియా వద్దగల పాలస్తీనా గెరిల్లాల స్థావరంపై ఇజ్రేలీ యుద్ధ పడవలు మిన్నరాత్రి రెండుసార్లు దాడులు జరిపాయని నేడిక్కడ ఇజ్రేలీ సైనిక ప్రతినిధి ఒకరు చెప్పారు.

తమ యుద్ధ పడవలు కాల్పులు జరిపి సురక్షితంగా తిరిగి వచ్చినవని ఆయన తెలిపారు. ఎంతసేపు కాల్పులు జరిగినదీ ఆయన వెల్లడించలేదు.

లెబనాన్ ప్రకటన

బేరూట్, నవంబరు 18 : ఇజ్రేలీయుద్ధ పడవల దాడిని తమ శతఘ్ని, టాంకు దళాలు త్రిప్పికొట్టి తరిమివేసినవని లెబనాన్ రక్షణ మంత్రిత్వశాఖ ప్రకటించింది.

రషిదియా వద్ద పాలస్తీనా కాందిశీకుల శిబిరంపై ఇజ్రేలీ యుద్ధ పడవలు దాడి చేసినవని, మొదటతూ నిన్నరాత్రి 11—45గంటలకు (భారత కాలమానం 3—15) రెండు యుద్ధ పడవలు తమ ప్రాంతీయ జలాలలోకి ప్రవేశించి కాల్పులు జరుపగా, తమ దళాలు ఎదురు కాల్పులు జరిపి తరిమివేసినవని, తిరిగి ఒంటిగంట ప్రాంతంలో మళ్లీ వచ్చి దాడి చేసినవని, తమ దళాలకు ఎలాంటి నష్టం వాటిల్లలేదని లెబనాన్ తెలిపింది.

ఇదిలా వుండగా ఇజ్రేల్‌లోను, ఇజ్రేల్ ఆక్రమిత అరబ్ భూభాగాలలోను పాలస్తీనా గెరిల్లాలు గత 24 గంటలలోను పెక్కుచోట్ల మెరుపుదాడులు జరిపి అనేక మంది ఇజ్రేలీ సైనికులను హతమార్చారని ఆక్రమిత ప్రాంతాలకు విశేషప్రతినిధి ఒకరు సంస్థ 'ఏఫ్పా' మెమోర్యల్‌నో నిన్న ఒక ప్రకటనలో తెలియజేసింది.

యెరుసలెం—హైఫాలో అల్‌ఫాహాద ఇజ్రేలీ సైనిక గవర్నర్ ప్రయాణం చేస్తున్నప్పుడు పాలస్తీనా గెరిల్లాలు విసిరిన పరతుపాకులలో కాల్పులుజరుగగా, గవర్నర్ బస్సు మరి కొందరు గాయపడినట్లు పేర్కొనబడింది.

టెల్‌అవీవ్—హైఫాలోద్దు లోపాలోజేరియా నగరాలలోను, నగరంలోను పెద్ద ఎత్తున భద్రత చర్యలు తీసుకోబడినవి.

సోవ్జ్ కేంబిజ్ ప్రభుతులు హవేదా విమానాశ్రయంలో దిగగానే సైనిక పందనం సమర్పించబడింది. వెంటనే నారు హెలికాప్టర్ నిక్కి నగర మధ్యభాగంలో ఉన్న ప్రభుత్వ అతిథిభవనానికి వెళ్లారు.

కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోబడినందున విమానాశ్రయంలో స్వాగత ప్రసంగాలేవీ జరుగలేదు.

అమెరికా అధ్యక్షుడు ఫోర్డ్ టోక్యో రాక

టోక్యో, నవంబరు 18 : అమెరికా అధ్యక్షుడు ఫోర్డ్ నేడిక్కడకు వచ్చారు.

ఫోర్డ్ రాక సందర్భంగా టోక్యో విమానాశ్రయంలో పెద్ద ఎత్తున భద్రత చర్యలు తీసుకోబడినవి.

స్త్రీలను మించిన పురుషులు

సంయుక్తరాజ్యసమితి, న్యూయార్క్, నవంబర్ 18: ప్రపంచంలో పురుషుల సంఖ్య స్త్రీల సంఖ్యను మించి పోయింది. ఈ నాడు స్త్రీలకన్న పురుషులు 100 లక్షలు ఎక్కువగా వున్నారు. సమితి నివేదిక ఒకదానిలో ఈ విషయం చెల్లడయింది.

1965 లో ప్రపంచ జనాభాలో స్త్రీల సంఖ్య 116.5 కోట్లు కాగా పురుషుల సంఖ్య 113.7 కోట్లుగా వుండేది. ఈ పరిస్థితి యిప్పుడు తారుమారవడంతో పురుషులు 199.8 కోట్లు మంది, స్త్రీలు 198.8 కోట్ల మంది వున్నారు. ప్రపంచంలో ఈ నాడు మొత్తం జనాభా సంఖ్య 398.6 కోట్లు

ఉర్దూ పట్ల అభిమానం ప్రకటించడంలో లోక్‌సభలో పలువురు సభ్యుల పోటాపోటీ

న్యూఢిల్లీ, నవంబరు 18: ఉర్దూభాష పట్ల తమ అభిమానాన్ని ప్రకటించడంలో లోక్‌సభలో నేడు పలువురు సభ్యులు ఒకరితో ఒకరు పోటీ పడ్డారు.

ఉర్దూభాషాభివృద్ధికి అన్ని పనులు జరుగుతాయనేట్లు చూసే విషయంలోను, ఉర్దూ పబ్లిక్‌కాలే వారికి విద్య, సాంస్కృతిక కరిపిలనా సంబంధమయిన అన సరాలను తీర్చే విషయంలోను తమ ఆత్రుతను, ఆసక్తిని వ్యక్తం చేయడంలో కటుడా సభ్యులు పోటీ పడ్డారు.

ఉర్దూభాషాభివృద్ధికి 1972 మే లో నియమించబడిన గుజ్రాల్ సంఘం తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించినదా అన్న ప్రశ్న పై నేను లోక్‌సభలో చర్చ జరిగింది.

గుజ్రాల

గంటల పంచాంగం

శ్రీ ఆనందనామ సం. కార్తిక శు. పంచమి
1974వ సం. నవంబరు19 మంగళవారం
మంగ: శు.పంచమి: ఉ. 10.04, ఉత్తరాషాఢ: రా. 12.11, వర్జ్యం : ఉ. 6.27 మొదలు 8.13 వరకు. తె. 4.40 మొదలు.
1974 వ సం. నవంబరు 20 బుధవారం
బుధ : శు. షష్ఠి : ప. 12.23 శ్రవణం : రా. 3.05. శేష వర్జ్యం : ఉ. 6.27 వరకు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 – 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము లన మనంబునకగు దా
నొరులకు వవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథమున కెల్లన్
(మహాభారతము)

శ్రీ ఆనందనామ సం. కార్తిక శు. పంచమి
మంగళవారం

కొత్త ఉత్తర్వు

—:o:—

యుద్ధం జరుగుతున్నప్పుడు దేశం రక్షణ కోసం ప్రభుత్వం కొన్ని విశేషమయిన అధికారాలని తీసుకొనటంలో ఆశ్చర్యం లేదు. యుద్ధం అయిపోయిన తరువాత కూడా ప్రభుత్వం కొంతకాలం వరకు ఈ అధికారాలని వదులుకొనకుండా ఉండవచ్చు. ఆంతరంగిక భద్రతా చట్టం కొంతకాలంగా దేశంలో అమలులో ఉంటూనే ఉంది దానిని రద్దు చెయ్యాలని కొందరు తరచు అంటూనే ఉన్నారు. అహింసా పద్ధతుల మీద నమ్మకం లేని వారు కూడా దీని దుర్వినియోగం గురించి మాట్లాడుతూనే ఉన్నారు. ఇటువంటి వారి ఆరోపణలకి సమాధానం చెప్పటం కష్టం. అయినప్పటికీ అధికారంలో ఉన్న వారు సొరపాటునయినా నేరాలు చెయ్యని వారిని అక్రమంగా దండించరాదన్న వాదాన్ని తోసిపుచ్చటానికి వీలులేదు. దొంగరవాణా చేస్తున్న వారుగా పరిగణింపబడే వారిని కొందరిని ఇటీవల నిర్బంధించటం జరిగింది. నిర్బంధించే పద్ధతులలో లోపాలవలన వారి నిర్బంధం ఎక్కువ కాలం సాగలేదు. దొంగ రవాణా చేసే వారు లేక స్మగ్లర్లు దేశానికి చెప్పలేనంత హాని చేస్తున్నారు. కనుక వారిని ఏ విధంగా నయినా దండించాలన్న వాదాన్ని పురస్కరించుకుని అధికారంలో ఉన్నవారు ఇటీవలే రాష్ట్రపతిచేత ఒక ఉత్తర్వుని జారీ చేయించారు. దాని ఫలితంగా స్మగ్లర్లకింద పరిగణింపబడి నిర్బంధానికి గురి అయినవారు అప్పీలు చేసుకొనటానికి వీలులేని పరిస్థితి ఏర్పడినమాటనిజం. కొత్త ఉత్తర్వుదుర్వినియోగం కానంతకాలం ఎటువంటి ప్రమాదమూ లేదు. అధికారంలో ఉన్నవారు నిచక్షణతో చట్టవిరుద్ధమయిన పనులుచేస్తున్న వారిని మాత్రం నిర్బంధించి, సకాలంలో విచారణ జరిపి తగిన నిర్ణయాలు జరగటానికి వీల్లుకల్పిస్తే మంచిదే; కాని, "మీసా"లేక అంతరంగిక భద్రతారక్షణచట్టం రాజకీయాలలో స్థానం చేసుకుంటే ప్రజాస్వామ్యవ్యవస్థకే ముప్పుకలుగుతుంది. అన్నివర్గాలవారు ఈ ప్రమాదాన్ని గుర్తించి, సంయమనంతో నడుచుకుని సంఘ విద్రోహులమీద తగిన చర్యలు ఏ విధంగా తీసుకుంటే మంచిదో నిర్ణయించాలి.

చెరుకు కనీస ధరపై కేంద్ర ప్రభుత్వ వైఖరి : రాష్ట్ర చెరుకు రైతు సంఘం ఆగ్రహం

విజయవాడ, నవంబరు 18 : 1974—75 సంవత్సరం చెరుకు సీజన్‌లో టన్నుకు రు.120లు చొప్పున చెరుకుకి ధర ఇవ్వాలని, స్వేచ్ఛా విపణిలో చక్కెర అమ్మకాల ద్వారా వచ్చే మొత్తంలో 66 శాతం చెరుకు రైతులకు ఇవ్వాలని తాను చేసిన నిర్ణయాన్నిరాష్ట్రంలోని చక్కెర ఫ్యాక్టరీలన్నీ అమలు జరిపేట్లు రాష్ట్ర ప్రభుత్వం చూడాలని ఆంధ్రప్రదేశ్ చెరుకు రైతుల సంఘం తాలూకు కార్యావరణ సంఘం నిన్న కోరింది.

కార్యావరణ సంఘ అత్యవసర సమావేశానికి శ్రీ మల్లెల పద్మనాభరావు అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ ఎం. భావనారాయణ నివేదిక సమర్పిస్తూ, చెరుకు ధర విషయంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని అమలు చేయడానికి నిరాకరిస్తూ ప్రైవేట్ చక్కెర ఫ్యాక్టరీలు వ్రదర్శిస్తున్న వైఖరి పట్ల విచారం వ్యక్తం చేశారు. తమ కోరికలను సాధించుకునేందుకు ఆందోళనను ఉధృతం చేయవలసిందిగా చెరుకు రైతులకు ఆయన విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయ మార్కెట్‌లో చక్కెరకు మంచి ధరలు రావడం వల్ల పొందుతున్న భారీ ఆదాయంలో చెరుకు రైతులకు వాటా ఇవ్వవలసిందని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

చెరుకు రైతులు పదేపదే విజ్ఞప్తి చేసి నప్పటికి 1974—75 సీజన్‌కు చెరుకు కనీస ధరను తక్కువస్థాయిలోనేలక్ష్టేబ్లిడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రదర్శిస్తున్న వైఖరి పట్ల సమావేశం ఆగ్రహం వ్యక్తం చేసింది. దేశంలోనూ, విదేశీ మార్కెట్లలోనూ పెరుగుతున్న గిరాకికి తగ్గట్టుగా చక్కెర ఉత్పత్తిని అధికం చేయగలిగేందుకుగాను చెరుకు కనీస ధరను సాధ్యమైనంత త్వరలో సెంచవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని అర్థించింది.

చెరుకు రైతులు సరఫరా చేయడానికి అంగీకరించిన చెరుకులో 85 శాతం మేరకు సరఫరా చేయకపోయారనే నెపం నీదా వెలుకకి అదనపు ధర నిరాకరిస్తూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులో పేర్కొన్న నిబంధనలు పొందు పరచడంవల్ల కార్యావరణ సంఘం తీవ్ర ఆందోళన వెల్లడించింది. ఇది చెరుకు రైతులపై కక్ష సాధించేందుకు చక్కెర మిల్లుల మేనేజుమెంట్లకు అవకాశం ఇవ్వడం తప్ప మరేమీ కాదనీ, అందువల్ల ఆ ఉత్తర్వులో పేర్కొన్న నిబంధనలను తొలగించాలనీ కోరింది.

నిరసన తెల్పుతూ, గిట్టుబాటు అయిన ధర ఇవ్వాలన్న తమ వాదానికి భంగం లేకుండా ఫ్యాక్టరీలకు చెరుకు సరఫరా చేయవలసిందని చెరుకు రైతులకు కార్యావరణ సంఘం విజ్ఞప్తి చేసింది. ఫ్యాక్టరీల మేనేజుమెంట్లు వైఖరినిబట్టి చెరుకు సరఫరా చేయాలో, వాటాలో స్వయంగా నిర్ణయించుకొనవలసిందని స్థానిక చెరుకు రైతుల సంఘాలకు సంఘం సలహా ఇచ్చింది.

ఇండసారి చక్కెర పరిశ్రమపై కొత్త ఆంక్షలను, భారాలను విధించరాదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను సంఘం అర్థించింది. ఇలా పరిశ్రమ అయిన ఇండసారి చక్కెర పరిశ్రమను సర్వవిధాల ప్రోత్సహించాలనీ, ఈ పరిశ్రమవల్ల రైతులు ప్రయోజనం పొందడమేకాక, గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి సదుపాయాలు అభిస్తున్నాయనీ తెల్పింది.

శ్రీయుతులు వి. సూర్యారావు, పి. శివరామకృష్ణయ్య, ఎం. అంజయ్య, ఎ. కె.ఆర్. రామకృష్ణయ్య, ఎం. అంజయ్య, ఎ. కె.ఆర్. బి. కోటేశ్వరరావు, బి, వెంకటకృష్ణయ్య, జి. మున్నయ్య, పి. భాస్కరరాజు తదితరులు ప్రసంగించారు.

శృంగేరి పీఠానికి వారసులుగా శ్రీ భారతీ తీర్థస్వామి నియామకం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 18 : జగద్గురు శృంగేరి శ్రీ మదభినవ విద్యాతీర్థ మహాస్వాముల వారు, తమ అనంతరం శ్రీ శారదాచంద్ర మహాస్వామి పీఠానికి వారసులుగా శ్రీ భారతీ తీర్థస్వాముల వారిని మొన్న శృంగేరిలో ప్రకటించారు.

ఆ సభలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు, దేవాదాయమంత్రి రాజాసాగి సూర్యనారాయణరాజు, కర్నాటక గవర్నర్ శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా, రెవిన్యూ మంత్రి శ్రీ హనుమన్తి గౌడ ఉండడం సంతోషకరమన్నారు. (శ్రీ భారతీ తీర్థస్వాముల వారు పూర్వాశ్రమంలో శ్రీ రంగిరాజు పీఠారోహణజయంతులను పురంలో శృంగేరి లోని మహాస్వాముల వారితో ఉంటున్నారు. సర్వరావుపేట వాస్తవ్యులైన శ్రీ వెంకటేశ్వర అవధాన్లుగారి పుత్రులైన వీరు కొన్నేళ్ల క్రితం మహాస్వాములవారిని ఉజ్జయినిలో దర్శించి అప్పటినుంచి వారితోనే ఉంటూ అనేకశాస్త్రాలలో పాండిత్యాన్ని గడించారు. వారికి ఈ నెల 10,11 తేదీలలో మహాస్వాములవారు సన్యాసాశ్రమం ఇచ్చి తన శిష్యులుగా స్వీకరించారు.

సద్విద్యా సంజీవనీ సంస్థల కళాశాల వజ్రోత్సవాలకు కర్నాటక గవర్నర్ శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా ప్రారంభోత్సవంచేస్తూ సంస్కృత భాషను, ఆదరించాల్సిన అవసరాన్ని గురించి చెప్పారు. రెవిన్యూ మంత్రి శ్రీ హనుమన్తి గౌడ సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ మదభినవ విద్యాతీర్థ మహాస్వాముల వారు హనుమన్తుడుతూ యతీశ్వరులను పరమ భక్తులుగా పరిగణించే వారనీ, తమ తరువాత శ్రీ శారదాచంద్ర మహాస్వాములవారు మొదలైన వారు కూడా తెలుగువారేనని, అయితే ఉభయులకు ఆధ్యాత్మిక దృష్టియే తప్ప, వేరు దృష్టి లేదని అన్నారు.

గ్రంథాలయోద్యమం - కర్తవ్యాలు

ఆంధ్రప్రదేశ్‌లో గ్రంథాలయోద్యమం 19వ శతాబ్దంలోనే ప్రారంభమైంది. అప్పుడే కొందరు పుస్తకాల ద్వారా ప్రజలకు విద్యాదానం అందచెయ్యాలని వ్యక్తి పరమయిన గ్రంథాలయాలని నెలకొల్పుకున్నారు. క్రమంగా ప్రజలందరికీ అందుబాటులో ఉండే గ్రంథాలయాలు కావాలన్న ఉద్యమం లేచి అంతటా వ్యాపించింది. ఆంధ్రదేశంలో అడ్యార్ లైబ్రరీ, పెంకటరమణయ్య, గాడిచర్ల హరిసర్వోత్తమరావుగార్ల పేరులు ఈ సందర్భంలో శాశ్వతకీర్తిని సంపాదించుకున్నాయి.

స్వాతంత్ర్యం అనంతరం ఉద్యమం నలిష్టత తగ్గింది. 1959లో ప్రభుత్వం గ్రంథాలయాల ఉద్యమం బాధ్యతను తనమీద వేసుకుంది, 1960లో "ఆం. ప్ర. గ్రంథాలయ చట్టం" ఒకటి రూపొందించింది కూడా. ఈ చట్టాన్ని అనుసరించి ప్రతిజిల్లాకి ఒక గ్రంథాలయసంస్థ ఏర్పడింది. ప్రభుత్వం వాటికి సొమ్ము మంజూరుచ్యే విధానాన్ని నిర్ణయించింది.

సిబ్బంది సమస్య

అయితే, అవ్యవస్థలూ పెరిగిపోయాయి. ఈ రోజులలో లైబ్రరీల ఆదాయాలు సరిపోవటంలేదు. అసలు సంపాయితీలు, మునిసిపాలిటీలు వీటి తాలూకు మహాన్నత సక్రమంగా నిర్వహించటంలేదనే అనాథ. ఇక సిబ్బంది జీతాల విషయంలో కూడా గ్రంథాలయ సంస్థలు విస్తుపోయస్థితిలో ఉన్నాయి. ప్రభుత్వానికి ఈ సంస్థల ప్రతినిధులు విజ్ఞప్తులు చేసుకున్నారు, అధికారులు కొన్ని పద్ధతులని అనుసరించటానికి ప్రయత్నిస్తున్నారు. కాని మొత్తం విగాద పరిస్థితి సంతృప్తికరంగాలేదు.

రాష్ట్రంలో అన్ని గ్రంథాలయ సంస్థలలోనూ 1600మంది సిబ్బందిఉన్నారు. వీరు స్థానికోద్యోగులుగానూ, రాష్ట్ర ప్రభుత్వోద్యోగులుగానూ పరిగణింపబడటం లేదు. వారికి ప్రావిడెంటు ఫండు, పింఛనులు, గ్రాట్యుయిటీ మొదలయిన సౌకర్యాలులేవు. పనిగా వారికి సరి జీతాలు సక్రమంగా అందటంలేదు. సిబ్బంది తమని కూడా రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు చెయ్యమని అంగీకార చేస్తున్నారు.

పుస్తకాలు

1969 తరువాత గ్రంథాలయాల పుస్తకాలని అధికారం జిల్లా సంస్థలకి తీసుకుండా చేసే నిబంధనలు అమలులోకి వచ్చాయి. మంచి పుస్తకాలనికాని స్థానిక అధికారులు కొని ఉండకుండా చేసేందుకు ఇటువంటి చర్య తీసుకొనబడిందనవచ్చు. ఎటువంటి పుస్తకాలు లైబ్రరీలో ఉండాలో నిర్ణయించే కమిటీ ఒకటి ఏర్పరచటం జరిగింది. పుస్తకాలుకొనే పద్ధతులు నిర్ణయించటం కూడా జరిగింది. ఈ కమ్యుడాట్లు వలన పుస్తకాలు కొనటం, తెప్పించటం చాలా ఆలస్యం అవుతోంది.

డిటెక్టివ్, శృంగార సాహిత్యాన్ని తప్పించి ఇతర పుస్తకాలని జిల్లా గ్రంథాలయ సంస్థ ఎన్నిక కమిటీ ఎంచిన పుస్తకాలనికొని అధికారం జిల్లాగ్రంథాలయ సంస్థలకి ఇస్తే బాగా ఉంటుంది.

దానాలు

భక్తులు దానాలు ప్రభుత్వం ఆమోదించి వేదే ఆమోదించకపోవడన్న నిబంధన ఉంది. ఈ నిబంధన ఎందుకో అర్థంకాదు. ప్రభుత్వం ఆమోదం లేకపోవటం ఎంతో కష్టంగానూ ఆలస్యంతో కూడిన పనిగానూ తయారవుతోంది.

అభివృద్ధికి సూచనలు

ప్రస్తుతం అమలులో ఉన్న "రిక్రూట్‌మెంట్" పద్ధతి బాగాలేదు. జిల్లా ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి అధికారి పంపిన జాబితా నుంచి మాత్రమేకాక సక్రికా ప్రకటనలకి సమాధానంగా వచ్చిన (ఎం. ఎలో రిజిస్టరు అయిన) అభ్యర్థుల దరఖాస్తులని పరిశీలించి ఉద్యోగాలు ఇచ్చే అధికారం జిల్లా సంస్థలకి ఉండాలి.

ప్రతి గ్రంథాలయం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలకి వేదిక కావటానికి తగిన మార్పులు, అభివృద్ధి జరుగాలి.

జనుసేలకి మించిన జనాభాకల గ్రామాలలోనే ప్రాంతి గ్రంథాలయాలని నెలకొల్పాలని చట్టం అంటున్నది. చిన్నగ్రామాలకి కనీసం రిక్షా, బళ్లనిండా పుస్తకాలని పంపించి "సంచార గ్రంథాలయా"లని ఏర్పాటు చెయ్యాలి.

గ్రామాలలోనే కాక పట్టణాలలోనూ ఆడవారికోసం ఇళ్లకి పుస్తకాలు ఇచ్చే సంచార గ్రంథాలయాలు ఏర్పరచాలి.

జిల్లా గ్రంథాలయ సంస్థలకి అర్థిక సంపత్తిని "సెస్సు"ల వంటి సమ్మదాయాలే కాక ఇతర విధులుగా కూడా ధనాదాయం వచ్చేట్లు చూడాలి. అన్ని రకాల అభివృద్ధికీ ప్రజల సహకారం, ప్రభుత్వం తోడ్పాటూ అవసరం.

కె. వి. కొండలరావు

తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయసంస్థ అధ్యక్షులు

హిందూమహాసముద్రంలో నాటో రాజ్యాల సైనిక విన్యాసాలు, స్థావరాలు : స్వరణ్‌సింగ్ తీవ్ర విమర్శ

న్యూఢిల్లీ, నవంబరు 18 : హిందూ మహాసముద్రం ఉత్తర భాగంలో నాటో రాజ్యాలు, నాటోలో సభ్యత్వం లేని కొన్ని రాజ్యాలు జరుపదలచుకున్న సైనిక విన్యాసాలు భారత ప్రభుత్వం ప్రతిఘటిస్తున్నదని రక్షణమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ విన్నవించారు.

హిందూ మహాసముద్రంపై జరిగిన అంతర్జాతీయ ముగింపు సమావేశంలో శ్రీ స్వరణ్‌సింగ్ నేడు ప్రసంగించారు. హిందూ మహాసముద్రంలో నాటో రాజ్యాలు జరుపదలుచుకున్న విన్యాసాలలో నాటోలో సభ్యత్వం లేని పాకిస్తాన్ వంటి దేశాలు కొన్ని పాల్గొనబోతున్నట్లు భారతప్రభుత్వానికి సమాచారం అందిందని శ్రీ సింగ్ అన్నారు.

నాటోలో సభ్యత్వం లేని పాకిస్తాన్‌ను కూడా ఈ విన్యాసాలలో చేర్చటంవలన ఈ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితి నాటో రాజ్యాలు సృష్టించినట్లు అయిందని కూడా రక్షణమంత్రి అన్నారు. నాటో రాజ్యాలు అట్లాంటిక్ మహాసముద్రంలో గాకుండా హిందూ మహాసముద్రంలో సైనిక విన్యాసాలు ఎందుకు జరుపవలసి వచ్చిందని ఆయన ప్రశ్నించారు. ఏదో ఒక సైనిక లక్ష్యాన్ని సాధించడానికి వీరు ఈ పని చేస్తున్నట్లు కనిపిస్తున్నదని కూడా రక్షణమంత్రి అన్నారు.

హిందూమహాసముద్రంలో ఏ రకమైన సైనిక స్థావరాలు గాని యుద్ధ నౌకలుగాని పుండటం పట్ల భారతప్రభుత్వపు తీవ్ర ప్రతిఘటనను శ్రీ సింగ్ పునరుద్ఘాటించారు.

కేంద్ర పెట్రోలియం రసాయనాల మంత్రి శ్రీ కె. డి. మాలవీయ ప్రసంగిస్తూ హిందూమహాసముద్రంలో అగ్ర రాజ్యాల సైనిక స్థావరాలను ఏర్పరచటం వలన ఆసియా దేశాలకేగాక, భారత ఉపఖండంలోని దేశాలకుకూడా సుస్థిరత లేకుండాపోయే పరిస్థితి ఏర్పడిందని అన్నారు.

నేటి సమావేశంలో పోర్చుగల్, ఇరాక్ మరికొన్ని అరబ్ దేశాలు, రష్యా ప్రతినిధులు ప్రసంగించారు. వారంతా హిందూమహాసముద్రాన్ని శాంతిమండలంగా వుంచాలనీ, డీగోగార్షియాలో అమెరికా తన స్థావరాలను నిర్మాణంచరాదనీ కోరారు.

హిందూమహాసముద్రంలో సైనిక స్థావరాలను ఏర్పాటుచేసే యుద్ధ నౌకలను నిలపాలన్న సామ్రాజ్యవాద దేశాల ప్రయత్నాలను ప్రపంచంలోని శాంతి శక్తులు విఫలం చేయాలని ఇటీవల నాలుగు రోజుల పాటు జరిగిన అంతర్జాతీయ మహాసభ నేడు జారీ చేసిన ప్రకటనలో విజ్ఞప్తి చేసింది.

హిందూమహాసముద్ర ప్రాంత దేశాలు సమష్టిగా లూ అరంపై ప్రపంచాధిపత్యాన్ని నేకరించడానికి కృషి చేయాలని కూడా మహాసభ నేడు ఆమోదించిన ప్రకటనలో విజ్ఞప్తి చేసింది.

మహాసభ ఐక్యరాజ్యసమితికి ఒక సందేశం పంపుతూ హిందూమహాసముద్రంలో అమెరికా, దాని మిత్ర రాజ్యాలు సైనిక స్థావరాలను ఏర్పాటుచేయటం పట్ల యీ మహాసభలో పాల్గొన్న దేశాలు తీవ్రమైన ఆందోళన చెందుతున్నట్లు పేర్కొన్నారు.

హిందూమహాసముద్రంలో సైనిక స్థానాలను తొలగించటం వలన యీ ప్రాంతంలోని దేశాలు తమ సైనిక ఖర్చును తగ్గించుకొని ఆర్థికాభివృద్ధికి ఇంకా కృషి చేయటానికి వీలు అవుతుందని ఒక తీర్మానంలో మహాసభ పేర్కొన్నది. ఈ తీర్మానాన్ని మారిషస్ మంత్రి శ్రీ కేర్‌ఇంజ్‌జిల్‌సింగ్ ప్రతిపాదించారు.

దక్షిణాఫ్రికా, ఇండోచైనాలపై కూడ మహాసభ నేడు తీర్మానాలను ఆమోదించింది. ఇటీవల సమితి నుండి దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వాన్ని బహిష్కరించటం చేత ఈ ప్రాంతంలో స్వేచ్ఛాకాంక్షులకు బలం చేకూరి నట్లయిందని మహాసభ పేర్కొన్నది. దక్షిణ వియత్నాం, లావోస్, కంబోడియాలలో అమెరికా సైనిక చర్యలను ఒక తీర్మానంలో మహాసభ ఖండించింది.

విదేశీ ప్రతినిధులకు సన్మానం

అంతర్జాతీయ మహాసభలో పాల్గొన్న విదేశీ ప్రతినిధులకు కాంగ్రెసు అధ్యక్షుడు నేడు సన్మానం చేశారు. సన్మాన సమావేశంలో సోవియట్ ప్రతినిధి శ్రీ పొపొన్, ఉత్తర వియత్నాం ప్రతినిధి శ్రీ గుమెన్‌వై, శ్రీలంక ప్రతినిధి శ్రీ చంద్రగుణశేఖర్ ప్రభృతులు ప్రసంగించారు.

బాలకాండం
యామినీపద్మనాభస్వామి

6 వ సర్గ

తస్యాంపుర్యా మయోధ్యాయాం
దేవదేవస్య సంగ్రహః
దీర్ఘదర్శీ మహాతేజాః
పౌర జానపదప్రియః 1

ఆ అయోధ్యయందు నివసిస్తూ సరిసాటిలేనిదీ దశరథమహారాజు దేవదేవుడనేవాడ దేవాల ఆర్థము కూడా బాగా తెలిసినవాడు. ధీరుడు, శూరుడు, ధీరుడు అయిన సైనికుడుగూ, వారికి తగిన సైన్యాధిపతులుగూ, దేవశాస్త్రాలు చెప్పిన విద్వాంసులగూ వారిని పోషించడానికి తగిన సంపదగూ సమృద్ధిగా సమకూర్చుకున్నవాడు. దుర్గ సంరక్షణలో స్వయం పర్యవేక్షణ గలవాడు. నీతి పథిం పథించిన్నా రాబోయే కష్ట సుఖాలని బాగా ఆలోచించే దూరదృష్టి కలవాడు. తేజస్సు, సాటిలేని పరాక్రమం కలవాడు. పౌరులకూ తన అధికారం చెల్లుతున్న దేశీయులకూ ఎంతో ఇష్టుడు. . . .

ఇక్ష్వాకూణా మతిరథో
యజ్వా ధర్మపరోవశీ
మహర్షికల్పో రాజర్షిః
త్రిషులోకేషు విశ్రుతః 2

ఇక్ష్వాకు వంశీయులలో అతిరథుడు. యజ్ఞవిధిగా యజ్ఞాలు చేసినవాడు. కులోచితములైన ధర్మములను తప్పనివాడు. ప్రజలను తన చెప్పుచేతలలో ఉంచుకున్నవాడు. మహర్షి కుమారుడు. క్షత్రియ రూపములో ఉన్న ఋషి. ముల్లోకాలలో పేరు పెంపులు గలవాడు.

(పదిహేను మంది మహారథులతో ఆయోధనుడై యుద్ధము చేసినవాడు అతి రథుడు.)

బలవాన్ మాతామిత్రో
మిత్రవాన్ విజితేంద్రియః
ధర్మజ్ఞ సంధివిగ్రహకాలజ్ఞః
అజాత శత్రుశ్చమేసుతః 3

బలంధ్యాకడమైన చతురంగ బలం కలవాడు. తన సరిసాటివారితో "నగ" అనే అక్షరాలను తుడిచి వేసినవాడు. అన్నివిధాల దొగ్గుతైన మిత్రులు కలవాడు. జితేంద్రియుడు. సువర్ణ రత్న దివ్యాంబరాభరణాది సంపదలతోనూ, తరగని ధనాగారములోనూ ఇంద్ర కుబేరులకు సాటియైనవాడు.

(సైన్యవానికి ఇంద్రుడు, ధనసమృద్ధికి కుబేరుడు.)

[సశేషం]

లేఖలు

యర్నగూడెం - పొంగుటూరు రోడ్డు

అయ్యా! యర్నగూడెం—పొంగుటూరు రోడ్డు ఏలూరు—కొప్పూరు రోడ్డుతో దుర్గగూడెం నుండి సంగాయగూడెం, గాంధీనగరం, చిన్నాయగూడెం, కుంటుబ గూడెం, యాదవోలు, పెదుళ్లమండి, కన్నాయగూడెం గ్రామములను కలుపుతూనూ సుమారు తొమ్మిది మైళ్ల పొడవు కలిగి పొంగుటూరు వద్ద చిన్న జర్జ—కొయ్యలగూడెం రోడ్డుతో కలియుచున్నది. ఈ రోడ్డు ప్రక్క గ్రామముల రైతులు నారింజ, నిమ్మ, జల్దాయి, అనరాలు, వర్జినియా, పుగాకు మున్నగు వ్యాపార పంటలు ఎక్కువగా సంతీంపుచున్నారు. సదరు పంటలు యీపట్టు ఒక నైపుణ్య కొయ్యలగూడెం, జంగారెడ్డిగూడెం మార్కెట్లకు, మరో నైపుణ్య నిడదవోలు, తాడేపల్లిగూడెంమార్కెట్లకు పోవలసి ఉన్నది.

ఈ రోడ్డునకు 1966—67 సం. లో గ్రావెలు పోసినారు. 1969 సం. లో తుపానుకు గురియై రోడ్డు చాల వరకు పాడైనది. అప్పటినుండి యీదారి నోట మరియు చిన్నాయగూడెం ప్రజలు జిల్లా అధికారులకు అనేక సార్యయములు రోడ్డు పరిస్థితిని గూర్చి విజ్ఞప్తులు చేసి ఉన్నారు. అయినప్పటికి అధికారులు ఇంతవరకు సదరు రోడ్డు ఆవశ్యకతను గుర్తించలేదు. 1969 సం॥ ము నుండి లారీలు సరిగారాక రైతులు అనేక ఇక్కట్లు పడుచున్నారు. యీ ప్రాంతములో సుమారు 2,500 ఎకరములలో పండించుచున్న వర్జినియా పుగాకు కూడా బయటి మార్కెట్లకు పోవుటకు అనేక వ్యయప్రయాసలకు గురికావలసి వచ్చుచున్నది.

ఉన్న ఒక్క ప్రయివేటు బస్సు సక్రమముగా నడుచుటకు రోడ్డు ఎంత మాత్రము అనువుగా లేదు.

తుపానరికే అధ్వాన్న స్థితిలో ఉన్న ఈ రోడ్డు ది.14.10.74 తేదీ రాత్రి, 15.10.74న కురిసిన భారీ వర్షముల (సుమారు 14 టుక్కులు) వల్ల పూర్తిగా నాశనమైనది. ప్రస్తుతం ఈ రోడ్డుపై నైకిలు ప్రయాణం కూడా మిక్కిలి ప్రమాదకరంగా ఉన్నది.

సూరె సుబ్బారావు, యాదవోలు, ప. గో. జిల్లా.

కడపలో కాలేజీలు

అయ్యా! 31.10.74 నాటి ఆంధ్రపత్రికలో "కడపలో చాలా ప్రభుత్వ కళాశాలలు ఉన్నాయి" అన్న విషయం చదివి నవ్వాలో ఏడవాలో అర్థంకాలేదు. కడపలో ఉన్నది ఒకే ఒక ప్రభుత్వ కళాశాల. ఇక వేరే డిగ్రీ కళాశాలలు ఏవీ లేవు.

కడపజిల్లా మొత్తంమీద రెండే రెండు డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. ఇక్కడఉన్న ఇండస్ట్రియల్— ట్రేయినింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో కూడా చాలా తక్కువ కోర్సులు ఉన్నాయి. కడపలో పోస్ట్‌గ్రాడ్యుయేట్స్ కోర్సులు నెడతారని అడపాదడపా పత్రికలలో వార్తలు చదవడమే తాని, ఇంతవరకు పెట్టలేదు.

కడపజిల్లా రాయలసీమలో నడి బొడ్డులో ఉంది. శ్రీకృష్ణ దేవరాయుల ఆస్థానములోని అష్టదిగ్గజములలో అగ్రజుడైన సుప్రసిద్ధ తాళ్లపాక అన్నమాచార్యుల ప్రాంతమిది. శ్రీకృష్ణ దేవరాయుల పేరిట ఒక నిశ్వవిద్యాలయం స్థాపించగల పట్టణం కడప.

సాతన్తి నిర్వహకులు, ఏ, 72, చుట్టూరిగారి వీధి, కడప.

చిత్ర విచిత్రం

"వెలుగు బాటలు"

సంధ్రాలు పబ్లిసిటీలో బాలు మూవీస్ అనే కొత్త సంస్థ నడుస్తూ వెలిసింది. ఆ సంస్థ "వెలుగు బాటలు" అనే చిత్రాన్ని నిర్మిస్తోంది. ఇప్పటికే రెండు షెడ్యూల్స్‌షూటింగ్ పూర్తయింది. ఈ చిత్రానికి కొత్త బిర్రు బుద్ధి ఎన్నుకున్నారు. నిర్మాత పి. యస్. ఆనంద్. అతనికిదు బి. యస్. ప్రకాశరావు, నైపోటోగ్రఫీ పుష్పవ్యక్తే. ఇతనికిదర్శకత్వంలో పదిహేనేండ్ల అనుభవం ఉంది. దర్శకులు కె. బి. నాగభూషణం, చాణక్య, రంగదాస్‌గార్ల దగ్గర శిక్షణకు చేసిన ఇతను ఆ శాఖలోని అంగాంగాలను బాగా తెల్సుకుంటున్నాడు.

కొత్త, పాత నటీనటులతో రెగ్యులర్‌గా షూటింగు జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని త్వరలో పూర్తి చేసి జనవరిలో విడుదల చేయాలని, నిర్మాతలు, దర్శకుడు అభిప్రాయ పడుతున్నారు. కొత్తవారి అభిలాష, అభిమతం, విజయం కావాలని ఆశిద్దాం. ప్రకాశరావు పేరు పెట్టుకున్న ఈ చిత్ర దర్శకుడు ఆ పేరుకు పూర్తి న్యాయం చేకూర్చ గలరని విశ్వసిద్దాం.

చిత్రసమీక్ష :

అమ్మమనసు

ఏతి మంటలు చిటపటలలో కూడా "పరం జీవి" అని దీవించే దైవం అమ్మ ఒక్కటే నన్న సత్యాన్ని విజయలక్ష్మి మూవీస్ వారి "అమ్మమనసు" చిత్రంలో సోదాహరణగా చూపించారు.

ఈ చిత్రానికి కథను,స్క్రీన్‌ప్లేను,సంభాషణ దర్శకుడు కె. విశ్వనాథ్ చూపిన పనితనం వల్ల చిత్రం చివరివరకూ ఎంతో ఆసక్తిదాయకంగా నడుస్తుంది.

కథలో "టెంపో" ఉండేటట్లు చేయడంలో తనకుగల చాకచక్యాన్ని విశ్వనాథ్ మరోసారి ఈ చిత్రం ద్వారా నిరూపించుకొన్నారు. ముఖ్యపాత్రలను ధరించిన సత్యనారాయణ, జయంతి, శుభ, భారతి, చలం, మాస్టర్ బాబ్జీ ప్రశంసనీయమయిన నటనను ప్రదర్శించారు. కె. విజయ వాంగ్‌గా రాణించింది. డి. వి. నరసరాజు మాటలు, కృష్ణశాస్త్రి, వారాయణరెడ్డి, సీతూరి, పాటలు వసందుగా ఉన్నాయి. ముఖ్యంగా "చిట్టిపొట్టి పిచికలు కేవారా ! చిక్‌చిక్ రైలుబండి పాటలు బాగా ప్రచారంలోకి వస్తాయి. సంగీతం కె. వి.మహదేవన్ సమకూర్చారు.

స్టెట్స్‌లో "కొత్త ప్రయోగం" జరిగిన "అమ్మమనసు" తన సెంటిమెంటాలిటి"తో ప్రేక్షకులను,ముఖ్యంగా మహిళలను బాగా ఆకర్షిస్తుంది. ఈ చిత్రం నవయుగ విడుదల.

— వెంకట్రావ్.

దర్శనం

19-11-1974 మంగళవారం

శక సం. 1896 కార్తీకమాసం 28

★ మేషం : అన్ని వ్యవహారాల్లోనూ గౌరవం లభిస్తుంది. బంధువులకు సహాయం చేస్తారు.

★ వృషభం : మీ కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి. విద్యావైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

★ మిథునం : వృత్తి వ్యాపారాల్లో చికాకులు ఏర్పడతాయి. అనవసరమైన వ్యయం చేస్తారు.

★ కర్కాటకం : ప్రయత్నించిన ప్రతిపనీ సులువుగా నెరవేరగలదు. కుటుంబ సంతోషం లభిస్తుంది.

★ సింహం : మీరు అనుకొనేది ఒకటి. జరిగేది మరొకటి కావచ్చును. ధైర్యకార్యాలు నెరవేరతాయి.

★ కన్య : ముమ్ముందు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధిస్తారు. విరోధ కాలక్షేపాల్లో పాల్గొంటారు.

★ తుల : అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుం

CENTRAL WAREHOUSING CORPORATION

టెండరు నోటీసు

